డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ ఎప్పుడో?

- ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- అయోమయంలో ఇల్లు, స్థలం లేని పేదలు
- గత ప్రభుత్వం నిర్మించిన 'డబుల్' ఇళ్లు పంపిణీ చేయాలని పలువురి వేడుకోలు


మండల కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు

కమలాపూర్ : ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తోంది. అయితే ఉండటానికి ఇల్లు, కట్టుకోవడానికి ఇంటి స్థలం లేని నిరుపేదల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇల్లు, ఇంటి స్థలం లేని నిరుపేదల కోసం గత ప్రభుత్వం మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లల్లో మౌలిక వసతులు కల్పించి పంపిణీ చేసి తమ సొంతింటి కల నెరవేర్చాలని కోరుకుంటున్నారు.

420 డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం..

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తానని చేసిన వాగ్దానం మేరకు మండలానికి 790 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేశారు. అందులో 520 ఇళ్ల నిర్మాణం చేపట్టి కమలాపూర్‌లో 320, గూడూరులో 50, మర్రిపల్లిగూడెంలో 50 ఇళ్ల చొప్పున మొత్తం 420 డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించారు. నిర్మాణం పూర్తైనప్పటికీ రోడ్లు, డ్రెయినేజీలు, మరుగుదొడ్లు, విద్యుత్, వాటర్ వంటి మౌలిక వసతులు కల్పించకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

సుమారు ఐదేళ్ల క్రితం ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ తదితర రాష్ట్రాల నుంచి వందలాది మంది కార్మికులు బతుకుదెరువు కోసం కమలాపూర్‌కు వలస వచ్చారు. వారికి ఇక్కడ ఉండటానికి ఇళ్లు లేకపోవడంతో కమలాపూర్‌లో ఖాళీగా ఉన్న కొన్ని డబుల్ బెడ్రూం ఇళ్లల్లో కొందరు నివాసం ఉంటున్నారు. మరికొందరు ఖాళీగా ఉన్న ఆ డబుల్ బెడ్రూం ఇళ్లను తమ స్థావరాలుగా మార్చుకుని వాటిల్లో పేకాట ఆడుతూ మద్యం, గంజాయి వంటివి సేవిస్తూ అనేక అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని సమాచారం. మద్యం మత్తులో డబుల్ బెడ్రూం ఇళ్ల తలుపులు, కిటికీలు ధ్వంసం చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డబుల్ బెడ్రూంలు వెంటనే పంపిణీ చేయాలి



గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి కమలాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను ఇల్లు, ఇంటి స్థలం లేని నిరుపేదలను గుర్తించి పంపిణీ చేయాలి. ఇంటి స్థలం ఉన్నోళ్లు ఇల్లు కట్టుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షలు ఇస్తామంటున్న ప్రభుత్వం.. ఇల్లు, ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఈ డబుల్ బెడ్రూం పంపిణీ చేయాలి.

\- జడల రజిత, కమలాపూర్

మమ్మల్ని పరిగణలోకి తీసుకోవాలి



నేను రాజస్థాన్ నుంచి వచ్చి 14 ఏళ్ల నుంచి కమలాపూర్‌లో ఉంటూ స్వీట్ హౌజ్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాను. ఇన్నేళ్లలైనా మాకు సొంతిళ్లు, సొంత జాగ కూడా లేదు. నెలకు రూ.9 వేలు అద్దె కడుతూ షాపు నడుపుతూ వెనకాల ఉన్న చిన్న గదిలో భార్య, ముగ్గురు పిల్లలతో ఉంటున్నా ను. డబుల్ బెడ్రూం పంపిణీలో మమ్మల్ని కూడా పరిగణంలోకి తీసుకో వాలి.

\- మాలి మానిక్‌చంద్

క్లుప్తంగా

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



ధర్మసాగర్ : మండలంలోని సోమదేవరపల్లిలో ఆదివారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా గబ్బెట శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా గబ్బేట అరవింద్, గ్రామ అధ్యక్షుడిగా నమిండ్ల సుమన్, ఉపాధ్యక్షుడిగా కుక్క చార్లెస్, ప్రధాన కార్యదర్శిగా కుక్క శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా కుక్క అశోక్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, సలహాదారుడిగా గబ్బేట ప్రేమ్, కమిటీ సభ్యులుగా రవి, బాలరాజు, ప్రవీణ్, నవీన్, అరుణ్, రాజేష్, మహేష్, సుకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నియామక పత్రం అందించారు.

బీజేవైఎం మండల కమిటీ ఎన్నిక


శ్యాంసుందర్, అధ్యక్షుడు


రఘువీర్, ప్రధాన కార్యదర్శి

భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బైరపాక కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేవైఎం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గాజ శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిగా రాపాకపల్లి గ్రామానికి చెందిన చింత రఘువీర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ నియామకానికి సహకరించిన వారికి నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

హసన్‌పర్తి: ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల హసన్‌పర్తి శాఖ కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ హసన్‌పర్తి శాఖ అధ్యక్షుడిగా గొర్రె దినేష్, ఉపాధ్యక్షులుగా రాము, సిద్దు, ప్రధాన కార్యదర్శిగా సందెల ప్రశాంత్, కార్యదర్శిగా ఆకునూరి అక్కి, నందం, సహాయ కార్యదర్శిగా తాళ్ల రణధీర్, ప్రచార కార్యదర్శిగా సందెల సాయినాథ్, కోశాధికారి లక్ష్మణ్ ఎన్నికయ్యారు.

ఎంఎస్ఎఫ్ కార్యవర్గం

ఎంఎస్ఎఫ్ హసన్‌పర్తి శాఖ అధ్యక్షుడిగా గడిపి అరవింద్, ప్రధాన కార్యదర్శిగా ఆరెపల్లి విప్లవ్, ఉపాధ్యక్షుడిగా సిద్దు, కార్యదర్శిగా మేకల సిద్దు, సహాయ కార్యదర్శిగా ఇమ్మడి సాత్విక్, కోశాధికారిగా చందును ఎన్నుకున్నారు.

మహిళను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

వేలేరు : మహిళను లైంగికంగా వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజ్మీర సురేష్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళను అదే గ్రామానికి చెందిన మురావత్ రమణ కొన్ని రోజుల నుంచి లైంగికంగా వేధిస్తుండటం, ఫోన్ చేసి బెదిరిస్తుండటంతో పలుమార్లు గ్రామపెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టిన కూడా అతడిలో మార్పు రాలేదు. వేధింపులు భరించలేక సదురు మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

కర్రలతో దాడిచేసిన వ్యక్తులపై..

ఓ వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కర్రలతో దాడి చేయగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజ్మీరా సురేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. లోక్యాతండా గ్రామానికి చెందిన మురావత్ రమణ గ్రామ పంచాయితీలో కారోబార్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం తన వ్యవసాయ పొలం దున్నేందుకు ట్రాక్టర్‌ను తీసుకుని వెళ్తుండగా గ్రామానికే చెందిన మురావత్ రాజు, భిక్షపతి, సోన, రాహుల్, సందీప్ అతడిని ట్రాక్టర్ పైనుంచి కిందకు తోసి కర్రలతో దాడిచేసినట్లు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

'అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు'



మడికొండ: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కర్పస్ నాగరాజ్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ఇళ్లు అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వస్కుల శంకర్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, వస్కుల పెద్దరాజు, బజ్జూరి శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్, కడమంచి సాయిలు, బైరపాక వేణు, బత్తుల సుమన్, బస్కే బాబు, ముంజ రమేష్, దండిగం సదానందం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

వివాహితపై అత్యాచార యత్నం

ఆత్మకూరు : మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహితపై ఓ వ్యక్తి అత్యాచార యత్నం చేయగా సదరు వివాహిత ఆదివారం ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. వివాహిత శనివారం ఇంటి వద్ద బట్టలు ఉతుకుతుండగా ఒంటరిగా ఉండడం గమనించిన అక్కంపేటకు చెందిన కడుదుల దేవేందర్ ఆమె చేయి పట్టుకుని అసభ్యంగా ప్రవర్తిస్తూ ఇంట్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. దీంతో ఆమె అరవడంతో కుటుంబ సభ్యులు, సమీపంలోని వ్యక్తులు రావడంతో పరారయ్యాడు. ఈ విషయంపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు.

ఆర్మీ జవాన్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ


ఆర్మీ జవాన్ ప్రవీణ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

శాయంపేట : మండలంలోని మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్ సోదరుడు ఆర్మీ జవాన్ ప్రవీణ్ ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం ప్రవీణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కొప్పుల గ్రామానికి చెందిన సామల రమేశ్‌బాబు ప్రథమ వర్ధంతిలో పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

వన్య ప్రాణులను వేటాడడం నేరం

శాయంపేట : వన్య ప్రాణులను వేటాడడం నేరమని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ హనుమకొండ జిల్లా సభ్యుడు సునీల్ అన్నారు. ప్రగతిసింగారం గ్రామంలో చలివాగు బ్రిడ్జి పరిసర ప్రాంతంలో ఆదివారం ఇద్దరు వేటగాళ్లు పక్షులను వేటాడేందుకు ప్రయత్నిస్తుండగా వన్యప్రాణి ప్రేమికుడు విజేందర్‌తో కలిసి ఆయన అడ్డుకున్నాడు. అటవీశాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందించగా వేటగాళ్ల నుంచి వేట సామగ్రిని స్వాధీనం చేసుకుని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం చెరుకుపాలెం గ్రామాని చెందిన సానికొమ్ము బాబు, సానికొమ్ము రామాంజి గ్రామాల్లో సంచరిస్తూ పందులను విక్రయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వేటగాళ్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా


పరామర్శిస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి

ఆత్మకూరు (దామెర) : బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. దామెర మండలంలోని ల్యాదెళ్లలో గొడిశాల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న విజయ్‌చందర్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయకులు శ్రీకాంత్, నవీన్, రోహిత్, శ్రీకాంత్, దేవేందర్, శ్రీనివాస్, సుమంత్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందించిన స్నేహితులు

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పెరుమాండ్ల మొగిలి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మొగిలితో పాటు 1990–91లో పదోతరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు చేయూతనిచ్చారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15వేలు ఆర్థికసాయం అందించారు.

కేంద్రం కక్ష సాధింపు చర్యలు


మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం బాధ్యుడు

వరంగల్ చౌరస్తా: కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టం పెన్షనర్లపై కక్ష సాధింపు చర్యగా, ఆశానిపాతంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ కాశిబుగ్గ యూనిట్, వరంగల్ జిల్లా శాఖ ప్రతినిధులు అన్నారు. గిర్మాజీపేటలోని సరస్వతి విద్యానికేతన్‌లో తుమ్మ వీరయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను జాప్యం చేయకుండా త్వరగా మంజూరు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజయ్య, జిల్లాశాఖ బాధ్యులు ఎండీ.మదర్ సాహెబ్, కుమారస్వామి, రత్నం, దానియల్, కె.మధుసూదన్ రావు, జిల్లాశాఖ అధ్యక్షులు సుధీర్ బాబు, మధుసూదన్ రావు పాల్గొన్నారు.

బీసీ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

విద్యారణ్యపురి: కాజీపేట మండలంలోని సోమిడిలోని మహాత్మా జ్యోతిరావు పూలే (బీసీ) మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం (2025 – 2026)లో డిగ్రీ కోర్సుల మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 24న స్పాట్ కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.సునీత తెలిపారు. బీఎస్సీ (ఎంపీసీఎస్, ఎంఎస్‌సీఎస్, ఎంఎస్‌డీఎస్, బీజెడ్‌సీ, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఏ (ఇపీహెచ్) గ్రూపుల్లో అడ్మిషన్లు పొందాలని పేర్కొన్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థినులు స్పాట్ కౌన్సిలింగ్ ప్రక్రియకు హాజరై నేరుగా అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. గురుకుల కళాశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థినులకు ఉచిత నాణ్యమైన విద్య, వసతి, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అధునాతనమైన కంప్యూటర్ ల్యాబ్, ఫిజికల్ ఎడ్యుకేషన్, పీజీ కోచింగ్ కూడా ఉంటుందని ప్రిన్సిపాల్ వివరించారు.

మంత్రి వాకిటి శ్రీహరికి సన్మానం



హసన్‌పర్తి: రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరిని కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. హైదరాబాద్‌లో మార్క్ విజయ్‌కుమార్, నారగోని కుమార్, వీసం సురేందర్‌రెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవరెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఖండించండి



నిరసన తెలుపుతున్న నాయకులు

వరంగల్ చౌరస్తా: ఇరాన్ దేశంపై అమెరికా సామ్రాజ్యవాద దాడిని ప్రతిఒక్కరూ ఖండించాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ, పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో ఆదివారం ధర్నా నిర్వహించారు. అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని పోస్టర్లు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కే.గోవర్ధన్ మాట్లాడారు. ప్రపంచ దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకోవడానికి అమెరికా చేస్తున్న దుర్మార్గపు దాడులను తమ పార్టీ ఖండిస్తోందని చెప్పారు. మధ్య పశ్చిమాసియా ప్రాంతాల్లో తమ ఆధిపత్యం నిలబెట్టుకోవడానికి అమెరికా, పశ్చిమ యూరప్ సామ్రాజ్యవాద దేశాలు కలిసి కృత్రిమ ఇజ్రాయెల్ దేశాన్ని ఏర్పాటు చేశాయని ఆరోపించారు. ఆ దేశానికి ఆర్థిక, సైనిక, వైమానిక, అణు సాంకేతిక పరిజ్ఞానం సహకారం అందిస్తూ దాడులు చేయిస్తున్నాయని విమర్శించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్, రాజేందర్, పౌర హక్కుల సంఘం నాయకుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాపాడుకోవాలి



ఖిలా వరంగల్: కార్మిక హక్కులను కాపాడుకోవాలని కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు సీహెచ్.రంగయ్య సూచించారు. వరంగల్ ఉర్సు గుట్ట వద్ద సీపీఎం జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవనంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా శిక్షణ తరగతులు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్రం విభజించిందని అన్నారు. అవి యజమాన్యానికి మేలు చేకూర్చే విధంగా, కార్మికులకు అన్యాయం చేసేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. దోపిడీ – మూలాలు అనే అంశంపై సీఐటీయూ నాయకుడు టి.ఉప్పలయ్య ప్రసంగించారు. ఉసిల్ల కుమార్, వనదాసు దుర్గయ్య, మాదాసి దివ్య, ఇనుముల ఎలిషా తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా 609 సర్వే నంబర్ భూమి

- నిలిచిన చిల్డ్రన్ పార్కు నిర్మాణ పనులు


మధ్యలోనే నిలిచిన చిల్డ్రన్ పార్కు నిర్మాణ పనులు

పరకాల : మాదారం శివారులోని దామెర చెరువు పక్కన గల 609 సర్వే నంబర్‌లో 19 గుంటల భూమి వివాదాస్పదంగా మారింది. ఓ వైపు చిల్డ్రన్ పార్క్ కోసం పనులు చేస్తుండగా తమదేనంటూ వీఆర్ఏలు, వీఆర్ఓలు ఆందోళన చేపడుతున్నారు. పార్కు పనులు నిలిపివేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. అయితే ఆ భూమి తమ తాతలకు సంబంధించిన భూమి అంటూ నేరేళ్ల శంకర్ దంపతులు పట్టాపాస్‌పుస్తకం, పహణీతో భూమి వద్ద ఆందోళకు దిగారు. అన్యాయంగా తమ భూమిని వీఆర్ఏలు, వీఆర్వోలు ఆక్రమించుకోవడంపై 15 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. తమ తాత నేరేళ్ల నర్సయ్య పేరిటా పాస్‌పుస్తకం, పహణీ ఉండగా వీఆర్వోలు, ప్రభుత్వం ఏలా ఆక్రమించుకుంటుందని ప్రశ్నించారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. దీంతో చిల్డ్రన్ పార్క్ నిర్మాణం కోసం కాంట్రాక్టర్ మట్టి పోసి పనులు నిలిపివేశాడు.

పార్కింగ్ అడ్డాగా ప్రయాణ ప్రాంగణం


మాందారిపేట ప్రయాణ ప్రాంగణం ఎదుట పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు

శాయంపేట : మండలంలోని మాందారిపేట స్టేజీ వద్ద ఆర్టీసీ ప్రయాణికుల కోసం గత ప్రభుత్వం ప్రయాణ ప్రాంగణం నిర్మించింది. అయితే పలువురు ద్విచక్ర వాహనాలను అక్కడే పార్కింగ్ చేస్తుండడంతో ఇతర ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. వాహనాలు నిలుపరాదని ఆర్టీసీ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ ద్విచక్ర వాహనదారులు పెడచెవిన పెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. వర్షాకాలంలో నేపథ్యంలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రయాణ ప్రాంగణం ఎదుటు వాహనాలు పార్కింగ్ చేయండా చర్యలు చేపట్టాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

- బీజేపీ ఆధ్వర్యంలో రచ్చబండ


మాట్లాడుతున్న గాడిపల్లి రాజేశ్వర్‌రావు

ఐనవోలు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో ఆదివారం రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ 11 సంవత్సరాల పాలనలో తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిపేందుకు శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ పెండ్లి తిరుపతి అధ్యక్షతన రచ్చబండ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో పల్లెప్రకృతి వనం, స్మశాన వాటిక, తెల్ల రేషన్ కార్డులకు 3 నెలల ఉచిత బియ్యం, కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి రైతుకు సంవత్సరానికి రూ. 6వేలు, పీఎంశ్రీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలకు నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాదాసు ప్రణయ్, ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షుడు ఆనందం, కార్యదర్శి విక్రమ్, నాయకులు భాస్కర్, రాజు, ఆగారెడ్డి, మోహన్, అశోక్, సతీశ్, కుమార్, సంపత్, పూర్ణచందర్, అశోక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- ఆ ఫోరం జిల్లా కార్యదర్శి సదానందం


మాట్లాడుతున్న సదానందం

ఆత్మకూరు : ఉద్యమకారులకు ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రచురించినట్లు ఉద్యమకారులకు 250గజాల ఇంటిస్థలం, పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నప్పటికీ క్యాబినెట్‌లో చర్చించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంతో మంది తెలంగాణ ఉద్యమకారులు ప్రాణాలను లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగస్వాములయ్యారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బాబుమియా, ప్రధాన కార్యదర్శి రాజయ్య, మాజీ సర్పంచ్ సామెల్, తెలంగాణ ఉద్యమకారులు జనార్దన్‌రెడ్డి, రాజు, గణపతి, నర్సయ్య, స్వామి, పైడి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థినులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్సై సురేష్

వేలేరు : మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం నాశనమవుతుందని ఎస్సై అజ్మీరా సురేష్ అన్నారు. ఆదివారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, వరంగల్ సీపీ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు తమవంతు సహకారం అందించాలని అన్నారు. ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నా, వినియోగించినా వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వలన మత్తులో నేరాలు చేసే ఆస్కారం ఉందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సేవే సంస్థ లక్ష్యం


సభలో పాల్గొన్న పద్మాక్షి హౌసింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

హన్మకొండ కల్చరల్: సామాజిక సేవే తమ సంస్థ లక్ష్యమని పద్మాక్షి హౌసింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. హనుమకొండ లష్కర్‌బజార్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో పద్మాక్షి హౌసింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావాన్ని పురస్కరించుకుని ఆదివారం సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, సంస్థ లీగల్ సెల్ కమిటీ కన్వీనర్ అనుముల రమేష్, సభ్యులు పాశికంటి జయలక్ష్మి, జ్యోతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు సంఘటితం కావాలని, సంస్థను బలోపేతం చేయాలని కోరారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యప్రకాష్ పాల్గొన్నారు.